విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 27, ఫిబ్రవరి 2024 4 పేజీలు



స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

అధికారులను ఆదేశించిన ఇన్చార్జి కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను ఇన్చార్జి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాంకార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగాతనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ప్రతి

2

ఎన్నికల హామీని నెరవేర్చిన సీఎం-మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి, వివిధ అభివృధి పనులను చేపట్టి పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తొలుత పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధులు 8 లక్షల రూపాయలతో నిర్మించిన జల శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పులికల్లు గ్రామంలో 21.50 లక్షలతో సైడ్ కాలువలు ప్రారంభించారు.96 మంది లబ్ధిదారులకు 124 ఎకరాల అసైన్మెంట్పట్టాలుపంపిణీచేసారు.137 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల పింఛను జనవరి నుండి రూ 3000 లు పించను గ్రామ వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా వారి ముంగిటకే వచ్చే విధంగా ఏర్పాటు చేశారన్నారు. వైయస్.అర్ పథకం ద్వారా సంఘ బంధాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారన్నారు. వై యస్ ఆర్ చేయూత పధకం 3 విడతలు అమలుపర్చి, 4 వ విడత ఈ నెలలోనే రు.18,750 లు వంతున మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామన్నారు. 20 సంవత్సరములుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న పేద రైతులకు "దున్నేవాడిదే భూమి" అనే నినాదాన్ని నిజం చేస్తు వారికి సర్వ యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేశామని, ఇది దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు. వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు

2

భారీ మెజార్టీతో గెలుస్తా :మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు :మహేంద్ర టిడిపి రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తానని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాబు షూరిటీ భవిష్యత్కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన లో రాష్ట్రం రావణకాష్టగా మారిందని విమర్శించారు. తెలుగుదేశం కార్యకర్తలు మీడియా పై దాడులే ఎందుకు తార్కాడమన్నారు. చంద్రబాబు నాయుడు తోనే సుపరిపాలన సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని అరాచకాలు కు అడ్డు ఆపే లేకుండా పోయిందని విమర్శించారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పెను మార్పులు చోటేసుకొని పది స్థానాలు గెలుస్తామని ఇదే మా వ్యక్తం చేశారు. కాకానిపై మూడోసారి గెలుపు నాదేనని అన్నారు. అంతకుముందు కట్టుపల్లిలో బాణాసంచా మేడ తాళాలతో నందగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి కు శాలువా పూలమాలతో సత్కరించ ఘన స్వాగతం పలికారు. అనంతరం 30 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారికి కండువాలు కప్పి వారికి సోమిరెడ్డి ఆహ్వానించారు. దువ్వూరు శేషు రెడ్డి, మహేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, పొన్నూరు రామకృష్ణయ్య, పచ్చిపాలరామిరెడ్డి, రాయపాటి కిరణ్ ,చల్లగిరి ప్రసాద్, శివుడు రాజా గౌడ్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యనిషేధం హామీపై మాట తప్పిన జగన్

- తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : మధ్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీ పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని కావలి అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య నిషేధం అని చెప్పినప్పుడు ప్రజలు ఎంతో సంతోషించారని, కానీ నేడు మద్యం రేట్లను మూడు రేట్లు పెంచేశారని అన్నారు. 57 నెలల పాలనలో సుమారు 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్వారా సమకూరిన లక్షల కోట్ల ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్లాడని విమర్శించారు. నాసిరకం మద్యం కారణంగా దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యంతో ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు. సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కావలి వంటి చిన్న పట్టణం కూడా గంజాయికి కేంద్రంగా మారిందన్నారు. నాసిరకం మద్యం సేవించి విచక్షణ కోల్పోయి నేరాలకు, అత్యచారాలకు పాల్పడుతున్నారని అన్నారు. మధ్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చి నేడు రాబోయే15 ఏళ్ల పాటు వచ్చే మద్యం ఆదాయం కూడా తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకున్నారన్నారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్ కాకుండా నగదు చెల్లింపులు వెనుక పెద్ద స్కామ్ ఉందని అన్నారు. చిన్న చిన్న అంగళ్లలో కూడా డిజిటల్ పేమెంట్స్

2

జిల్లా టీడీపీ నేతలు కలిసిన కాకర్ల సురేష్

విశాలాంధ్ర- ఉదయగిరి : నెల్లూరు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా నాయకులను సోమవారం కలిశారు. రాజ్యసభ సభ్యులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి తిరుమల తిరుపతి దేవస్థానం సలహా మండలి చైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని వారి స్వగృహంలో కలిశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మేయర్ షేక్ అబ్దుల్లా ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవులను వారి స్వగృహాలలో కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం ఆ నేతలు సురేష్ను శాలువాలతో సన్మానించారు. జిల్లా టీడీపీ నేతలు ఆయనకు పలు సలహాలు సూచనలు చేశారు తన గెలుపునకు కృషి చేయాలని నేతలను కోరారు.

రోజుకో మలుపు..చివరకి ఎవరిది గెలుపు.. తెరమీదకు కొత్త అభ్యర్థి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాసనసభ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ తెర మీదకు కొత్త అభ్యర్థిని పేరు వచ్చింది ఆమె పేరు కాకు ఉమా వల్లి ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల ఆమె స్వగ్రామం విద్యా దికురాలు ఆయుర్వేద వైద్యం లో డిగ్రీ చేశారు. కడప జిల్లా ఆమె మెట్టినిల్లు. ఆమె భర్త రైల్వే ఉద్యోగి ప్రస్తుతం భార్య భర్తలు విజయవాడలో నివసిస్తున్నారు. సంఘ సేవ కార్యక్రమాల్లో ఉమా వల్లికి ఆసక్తి ఆమధ్య కొన్నాళ్లు ఆమె చైతన్య యోజన పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. కందుకూరు నియోజవర్గ పార్టీ సమన్వయకర్తగా ఇప్పటికే కటారి అరవింద యాదవను వైయస్సార్ పార్టీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే అయితే నియామకం జరిగి రెండు వారాలు గడిచినప్పటికీ ఆమె కందుకూరు వైపు కన్నెత్తి కూడా చూడలేదు అరవిందయాదవ్ అత్తింటి వారు శాసనసభ ఎన్నికల్లో పోటీకి సుముఖంగా లేరని తెలిసింది అందువల్లే పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ్ సాయి రెడ్డి శనివారం నెల్లూరులో నిర్వహించిన పార్టీ ముఖ్య సమావేశానికి అరవింద యాదవ్ హాజరు కాలేదు అయితే ఆమె తండ్రి వంకి పెంచలయ్య సమావేశానికి వెళ్లారు కందుకూరుకు శనివారం సాయంత్రం వస్తామని పెంచలయ్య పాత్రికేయులకు సమాచారం ఇచ్చినప్పటికీ రాలేదు కందుకూర్ పర్యటన వాయిదా పడింది. ఆ తర్వాత పాత్రికేయులకు సమాచారం ఇచ్చారు. అరవింద యాదవ్ కందుకూరుకు రావడానికి ఇష్టపడకపోవడం వలనే పెంచలయ్య పర్యటన వాయిదా పడిందని తెలిసింది. కుమార్తెకు బదులు తానే ఎన్నికల బరిలోకి దిగాలని వంకి పెంచలయ్య ఆలోచిస్తున్నారని వినిపిస్తోంది అయితే పెంచలయ్య అభ్యర్థతం వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం సుముకంగా లేదు. ఈ నేపథ్యంలోనే వంకి పెంచలయ్య అభివృద్ధిగా నిలపడానికి అధిష్టానం అంగీకరించడం లేదు .అరవింద యాదవ్ రంగంలోకి దిగక పోతే యాదవ సామాజి వర్గాని కె చెందిన మరో మహిళను తెర మీదకు తీసుకురావడానికి అధిష్టానం ఆలోచన చేస్తుంది ఇందులో భాగంగానే కాకు ఉమా వల్లి పేరు తెం˘మీదకు వచ్చింది. ఇప్పటికే వైసీపీ అధిష్టానం ఉమా వల్లి వివరాలను ఉలవపాడు మండలంలో ఆరా తీస్తుంది.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందని, అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివి పిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్, మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు, రవీంద్ర, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చిన సీఎం-మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

జగనన్న చేదోడు, వాహన మిత్ర, మత్స్యకార భరోసా, రైతు భరోసా, ఈ బీసీ నేస్తం,అమ్మఒడి, వంటి మరెన్నో పథకాలకు రూపకల్పన చేసి సమర్థవంతంగా అమలు పరచడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి వారి అర్హతను బట్టి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియ చెప్పి ఆ పథకాలు వారికి లబ్ధమయ్యే విధంగా చూశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించా మని, ప్రతి ఇంటికి రక్షిత నీటి కొళాయిలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాలలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపా మన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టామని, దానితో ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కంటే 20 శాతం అధికంగా వెచ్చించి రైతులు లాభపడే విధంగా పుట్టి 23 వేల రూపాయలకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారన్నారు. పులికల్లు గ్రామానికి కమ్యూనిటీ హాలు ప్రజలు కోరారని, దానికి వెంటనే 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అదేవిధంగా పర్వతాపురం ప్రాంతానికి మాతమ్మ గుడి నిర్మించమని అడిగారని, దానికి సంబంధించి విధి విధానాలు పూర్తి చేసి టీటీడీ నిధులు రూ.10 లక్షలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు. మా కుటుంబాన్ని ఆదరించిన గ్రామాల్లో పులికల్లు గ్రామం కూడా ఒకటని, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు పులికల్లు గ్రామంలో నిర్మిస్తున్న " జగనన్న ఇళ్లను" మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు తహసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, జడ్పిటిసి నిర్మలమ్మ, ఎక్స్ ఎంపీటీసీ భారతమ్మ, వైస్ ఎంపీపీ వేణుంబాకం చంద్రశేఖర్ రెడ్డి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి : అదనపు కమిషనర్ శర్మద

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారము నిర్వహిస్తున్న స్పందన వేదికను నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్. ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్కువ వినతులు అందు కున్నామని, కచ్చా కాలువలు, డ్రైనేజి సౌకర్యాలు, మంచినీటి సమస్యలు, కల్వర్టులు, నూతన రోడ్ల నిర్మాణం, గృహ సదుపాయం, రెవెన్యూ, హెల్త్, ప్లానింగ్, వంటి అంశములపై స్పందన వేదికలో అందుకున్న వినతి పత్రములలోని సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. స్పందన పరిష్కారాలపై ప్రతీ శుక్రవారం సమగ్ర నివేదికను అందించాలని సూచించారు. స్పందన కార్యక్రమము లో భాగంగా విభాగాల వారీగా అందిన అర్జీలు రెవెన్యూ -2, ఇంజినీరింగ్ - 6, ప్లానింగ్ - 4, హౌసింగ్ - 6, హెల్త్ - 2, ఎస్టాబ్లిష్మెంట్ -1, మొత్తం 21 వినతులను స్పందనలో అందుకున్నారు. అందుకున్న వినతులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సూచించారు.స్పందన వేదికలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సహజ వాయువు పై వ్యాట్ తగ్గింపు కై నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :సహజ వాయువు పై వ్యాట్ తగ్గింపు కై నిర్ణయం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చొరవ హర్షణీయమని, ఏజీ అండ్ పి ప్రథమ సంస్థ సీఈవో అభిషేక్ గుప్తా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సహజ వాయువు పై సుమారు 24.5 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించాలన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ఆదర్శప్రాయం అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యాట్ తగ్గింపు కోసం తీసుకున్న నిర్ణయంతో నవ్యాంధ్ర ప్రదేశ్ లో మరింతగా పరిశ్రమలు వచ్చే అవకాశం అధికంగా ఉన్నాయని తెలిపారు. అలాగే రాష్ట్రంలో మరింత పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని, వ్యాపార సంస్థలను ఆకర్షించేందుకు వ్యాట్ తగ్గింపు నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక రంగంలో పోటీతత్వం పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో పైప్డ్ నాచురల్ గ్యాస్ (పిఎన్ జి) , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సి ఎన్ జి)ని వినియోగదారులు ప్రయోజనం పొందచ్చని తెలిపారు.

నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో ముగ్గురికి ఉద్యోగన్నతి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లకు ఉద్యోగన్నతి కల్పిస్తూ కమిషనర్ వికాస్ మర్మత్ ఉత్తర్వులు జారీ చేశారు. పారిశుద్ధ్య విభాగంలో హెల్త్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న టి ఈశ్వరయ్య, మహబూబ్ షరీఫ్, గిరీష్ కుమార్ లకు శానిటరీ ఇన్స్పెక్టర్ లు గా ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు అందజేశారు. పారిశుద్ధ్య విభాగంలో గత కొన్నేళ్లుగా ప్రమోషన్లు పెండింగ్లో ఉన్నాయి. కమిషనర్ వికాస్ మర్మత్ చొరవతో ప్రమోషన్లకు మోక్షం లభించింది.

ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు -ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారంతో కందుకూరు పట్టణంలో కోలాహలం. నాగేశ్వరరావుకు మద్దతు ప్రకటిస్తూ వెంట నడుస్తున్న మహిళలు, యువకులు. వరుసగా 3వరోజు కందుకూరు పట్టణంలోని 32 వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. పార్టీ నాయకులు. సాయినగర్ 7, 8 లైన్లలో గడప గడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ లాంటి హామీలు అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. వైసీపీ నాయకులు కొత్త అబద్ధాలు, కుట్రలతో మళ్లీ ప్రజల్లోకి రాబోతున్నారనీ హెచ్చరించారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో ప్రశ్నిస్తూ వారిని కడిగిపారేయాలని పిలుపునిచ్చారు. ఈ ఐదేళ్లలో అక్రమంగా సంపాదించిన సొమ్ము ను ఓటర్లకు పంచి మళ్లీ అధికారంలోకి రావాలన్నదే జగన్ ఆలోచన అని, ప్రజలు ఈసారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 మండలాల కందుకూరు రెవెన్యూ డివిజన్ ను ముక్కలుగా చేసి, కేవలం 7 మండలాలతో సరిపెట్టారని.. దాని ఫలితంగా కందుకూరు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోవడానికి ప్రస్తుత పాలకులే కారణమని విమర్శించారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపటం పెద్ద పొరపాటని, దానివల్ల కలిగే దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు తెలుస్తున్నాయన్నారు.తమ కుటుంబ సభ్యులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... తమరు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారని పలువురు గుర్తు చేసుకుంటూ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఆదుకున్న మీ వెంటే నడుస్తామని, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు కృతజ్ఞతతో చెప్పడం విశేషం. నాగేశ్వరరావు బదులిస్తూ, ఎక్కడైనా సమస్య ఉందని తెలిసిన వెంటనే మీ ముంగిటకు వచ్చి అండగా నిలబడతానని, పార్టీలకతీతంగా సాయం చేస్తానన్నారు. ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు ఉన్నం వీరాస్వామి, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్కల సైర విహారం

విశాలాంధ్ర- ఉదయగిరి : మండల పరిధిలోని సున్నవారి చింతల గ్రామంలో కుక్కల సైరవిహారంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు సోమవారం అయ్యాయి గ్రామానికి చెందిన కంచర్ల లక్ష్మి ఆల వెంకటేశ్వర్లు పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి కుక్కలు గ్రామంలో సంచరిస్తూ పోలువుర్లిపై దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను అరికట్టాలని కోరారు

హాస్పిటల్ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సలహా మండల సమావేశం సోమవారం ఎంపీపీ గన్నవరపు సుగుణ అధ్యక్షతన హాస్పిటల్ లో జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశం హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైనటువంటి పనులను ఆమోదించడం జరిగింది. అలాగే హాస్పిటల్లో అవసరమైన ఫర్నిచర్ కొనుగోలుకు కావలసిన ప్రతిపాదనలు కూడా ఆమోదించడం జరిగింది. అలాగే హాస్పిటల్ పనితీరును వైద్యాధికారి చందన ప్రియ ని అడిగి ఎంపీపీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డు వైసిపి నుండి టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 23వ వార్డు వైసిపి నుండి టిడిపి లోకి భారీగా చేరికలు జరి గాయి. 23వ వార్డు నుండి భారీ బైక్ ర్యాలీ చేపట్టి కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం భారీ బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. షేక్ రమీజ్ ఆధ్వర్యంలో వార్డు ఇంచార్జి వర్దినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, గోను రవి సమక్షంలో కొత్తగా ఓటు వచ్చిన వారు అలాగే వైసిపి పార్టీని వీడిన వారు 100 మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుండి యువత నాకు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్నారని, యువత కావలి అభివృద్ధి కోసం, కావలిలో ప్రశాంత వాతావరణం కోసం, వైసిపి మీద వ్యతిరేఖతతో ప్రభుత్వం మార్పు కోసం, తమ ఉద్యోగాల కోసం నన్ను కోరుకుంటున్నారని తెలిపారు. అభివృద్ధి చేయగల చంద్ర బాబును ముఖ్యమంత్రిసీఎం చేసుకోవాలని, నన్ను అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు.

దుకాణాల నిర్వహణకు వేలం పాట

విశాలాంధ్ర - ఉలవపాడు :మన్నేటికోటలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఆలయ కార్యనిర్వాహక అధికారి ప్రసాద్ అధ్యక్షతన టెంకాయలు, చెరుకు గడల దుకాణాలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. మార్చి నెలలో రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెరుగుతున్న భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని ఆదాయం పెంచే ఉద్దేశంతో దేవస్థాన పరిసరాలలో కొబ్బరికాయలు, చెరుకు గడల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ రేటుతో కొబ్బరికాయలు, చెరుకు గోడల పాపులకు వేలంలో దక్కించుకున్నారని ఆలయ కార్యనిర్వాహక అధికారి తెలిపారు.

మార్చి ఒకటిన కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వివిధకార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియుకార్యాలయం లో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి.ప్రసాద్, కె.అజయ్కుమార్, ఐఎఫ్టియు నాయకులు రాంబాబు,ఏఐఎఫ్టియు(న్యూ) నాయకులు యానాదయ్య, కృష్ణపట్నం పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి గోగుల శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజా పాల్గొని మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ తరలి పోతే వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతాయని సుమారు ప్రత్యక్షంగా పదివేల మంది తమ జీవనోపాధిని కోల్పోతారని తెలిపారు. ఆదాని కష్టపడటం పోటీ యాజమాన్యం తమ సొంతపోర్టుల అభివృద్ధి,లాభాల కోసం కృష్ణపట్నం పోర్టుని డస్ట్ బిన్గా మార్చే ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు కృష్ణపట్నం పోర్టు కేవలం బొగ్గు ఐరన్ ఓర్ ఎరువులను హ్యాండ్లింగ్ కొరకే ఉపయోగించి నెల్లూరు జిల్లా అని కాలుష్యకోరలోనికి నెట్టేసేందుకు ఆదాన్ని కృష్ణపట్నం యజమాన్యం చూస్తుందని తెలిపారు ఇప్పటికే పలు దఫాలు జిల్లా కలెక్టర్కు రాజకీయ కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ తరలిపోకుండా చూడాలని వినతిపత్రం ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మంత్రికాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ విషయంలో అబద్దాలు చెబుతూ నెల్లూరు జిల్లాకి ఎనలేని ద్రోహం చేస్తున్నారని పేర్కొన్నారు కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ తరలింపును రాజకీయాలు కోసం కాకుండా ఈ జిల్లా అభివృద్ధి కోసం ఈ జిల్లా యువతకు ఉపాధి కోసం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత జిల్లా ప్రజలపై ఉందన్నారు. కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ షెడ్యూల్ని పోర్ట యాజమాన్యం వెంటనే విడుదల చేయా లని లేని పక్షంలో మార్చి 1వ తేదీ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో గాంధీ బొమ్మ స్వతంత్ర పార్కు నుండి ఆర్టీసీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం ప్రజలకు విషయాలను వివరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మేడా సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన యువత

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు పట్ట ణంలో యువ నాయకుడు గుండు భాస్కర్ యువత 50 మందితో రాపూరు పట్టణ వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు గుండు రాఘవయ్య తిరుపతి పార్ల మెంట్ జిల్లా మైనార టి వైఎస్ఆర్ సిపి కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా అద్వార్యాన బాలాజి కళ్యాణ్ మండపంలో(పిచ్చిరెడ్డి కాంప్లెక్స్)లో సోమవారం తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మరియు వేంకటగిరి నియేజక వర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి మామ సీనియర్ వైఎస్ ఆర్ సిపి ప్రముఖులు మేడా సునీల్ కుమార్ రెడ్డి సమక్షం లో వైఎస్ఆర్ సీపీ పార్టీ లో చేరారు.వారికి వైఎస్ఆ ర్ సిపి కండువా కప్పిపార్టీలోకిఆహ్వా నించారు. ఈ కార్యక్రమములో జెసిఎ స్ ఇంచార్జీ దందొలు నారయణ రెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి, బండి రత్నాక ర్ రెడ్డి,ఏటూరి మొరలీ రెడ్డి, పిట్ట బొయిన వేంకట సుబ్బయ్య,షాదిమంజర్ చెర్మన్ గౌస్ పీర్, ఈద్గా (ముస్లీం ప్రార్ధనా మందిరం)చెర్మన్ పఠాన్ బాబు(కోకిల),కృష్ణా రెడ్డి, పోలయ్య వైఎస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

రామమందిర పుననిర్మాణానికి రూ. 5,11,116 విరాళం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు పట్టణంలోని రామమందిరం పునర్ నిర్మాణంపై ఆదివారం సమావేశం నిర్వ హించడం జరిగింది.పలువురు పెద్దలు సమావేశంలో పలు సూచన లు, సలహాలతో మార్చి 3 వ తేది ఆదివారం తిరిగి సమావేశంలో చర్చించి అందరి సలహాలతో పున ర్నిర్మాణం పై నిర్ణ యం తీసుకోని అందరికి తెలియ జేయడం జరుగు తుందని కార్యనిర్వహకులు తెలిపారు. ఈ వార్తకు స్పందించిన రాపూరు మండల స్థాని కులు రాపూరు మండలం లో వారి తండ్రి దివంగత నేత బండి కృష్ణా రెడ్డి జ్ఞాపకార్ధం ప్రతి దేవాలయాలకి లక్షల్లో విరాళాలు ఇచ్చి,తానున్నానంటు నీటి వసతి లేని గ్రామాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తూ,గ్రామలలో బస్ షెల్టర్స్, సన్మాన వాటిల్లో కర్మి క్రియలకు షెల్టర్ లు మండల మే కాకుండా నియేజక వర్గంలో,జిల్లా లో సేవా లందించిన బండి వేణుగోపాల్‌రెడ్డి దాతృత్వంలో రామమందిర పున ర్నిర్మా ణానికి సోమవారం ఐదు లక్షల పదకుండు వేల నూట పదహారు (5, 11,116) రూపాయలుప్రకటించారు.

విగ్రహ ప్రతిష్టకు హాజరైన శాసనసభ్యుడు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం వెంకటేశు పాలెంలోని సీతా సమేత కోదండ రామస్వామి లక్ష్మణస్వామి ఆంజ నేయస్వామి జీవద్వజం విమాన శిఖరం నూతనవిగ్రహ ప్రతిష్టకు కావలిశాసనసభ్యుడు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి సోమవారం పార్టీ శ్రేణులతోకలిసి హాజరయ్యారు. శాస్రోక్తంగా జరిగిన ప్రతిష్టకార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నాడు సకలదేవతలు కావలినియోజకవర్గం లోని ప్రజలకు అష్టైశ్వర్యాలు సకల సుఖాలు కలుగజేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనవెంట స్థానికనాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న స్పందనకు 8 ఆర్జీలు- ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన జగనన్న స్పం దన కార్యక్రమంలో 8 ఆర్జీలు వచ్చా యని అందులో రెవెన్యూ కు సంబం దించి 5 అర్జీలు 4 హౌస్ ప్లాట్లకు సంబందించి,1పోలం గురించి మొ త్తం 5 వచ్చాయి.రాపూరు పంచాయతీకి గురించి1బీ విద్యాశాఖ సంబంధించి 1బీ సిద్దవరం పంచాయతీకి సంబంధించి 1బీటోటల్ గా సోమవా రం 8 అర్జీలు వచ్చాయని సంభందిత శాఖ అధికారులకు ఇవ్వడం జరి గిందని అర్జీ దారులకు మెసేజ్ వస్తుందని రాపూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగయ్య తెలియజేసారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-ఆత్మకూరు : మార్చి 3, 4, 5 తేదిలో పల్స్ పోలియో విజయవంతం చేసేలా అందరం సమిష్టిగా కృషి చేద్దా మని ఆత్మకూరు అర్బన్ పీహెచ్ సీ వైద్యురాలు డాక్టర్ అస్మా, మహిమలూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అనూ షలు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని అర్బన్ పీహెచ్ సీలో పల్స్ పోలియోకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పల్స్ పోలియోకు సంబధించి 61 బూత్‌లు మార్చి 3,4,5 తేదిలలో ఏర్పాటు చేశా మన్నారు. ఇందులో 2 ట్రాన్సిర్ బూత్ లు, 2 మొబైల్ బూత్ లు ఉంటాయని పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓలు నజీర్, చలపతి, ఏసీడీపీఓ సునీలత, ఎంపీహెచ్ఈఓ సుధాకర్,ఎంపీహెచ్ఎస్ సయ్యద, పార్వతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర - ముత్తుకూరు : ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును బంగారు బాట వేసుకునేందుకు చిన్నతనంలోనే తనకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అదాని వరల్డ్ స్కూల్ ను సందర్శించిన డిప్యూటీ సెక్రటరీ అఫ్ మినిస్టరీ ఆఫ్ కరెంట్ అఫైర్స్ బుడిగి శ్రీనివాసుల రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమ వారం క్రిష్ణపట్నం అదాని వరల్డ్ స్కూల్ ను డిప్యూటీ న్యూఢిల్లీ సెక్రటరీ అఫ్ మినిస్టరీ ఆఫ్ కరెంట్ అఫైర్స్ బుడిగి శ్రీనివాసులు రెడ్డి సందర్శించారు. అదాని సైనిక్ స్కూల్ విద్యార్థులు కాపరింగ్ వందనముతో స్వాగతం పల కగా , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల పుష్ప గుచ్ఛములతో ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలని, సరైన లక్ష్యాలను ఎంచుకోవడమే కాకుండా లక్ష్యానికి తగిన నిర్విరామంగా కృషి చేయాలనీ అప్పుడే గమ్యాన్ని అందుకోగలమని తెలియ జేశారు. క్రమశిక్షణ తో సరైన ప్రణాళికతో ముందడుగు వేయగలిగితే తప్పనిసరిగా విజయాన్ని సాధించ గలమన్నారు. విద్యార్థి దశనుంచే మంచి అలవాట్లను నేర్చుకోవాలి అని సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని అప్పుడే విజయం అనే దారిలో మీరు ప్రయాణం చేయగలరని తెలియజేశారు. వికాసానికి, విజయానికి కావల సిన విషయాలలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. తన విజయానికి తన స్వీయ ప్రేరణ కారణం అని తన కృషి , క్రమశిక్షణ తో సరైన ప్రణాళికతో ఈ స్థాయి అందుకోగలిగానని, ఎక్కువగా పేపర్స్, బుక్స్ చదువుతూ జనరల్ నాలడ్జి సంభందించిన పుస్తకాలను చదవాలని ఖాళీ సమ యా న్ని సద్వినియోగం చేసు కోవాలని తెలియజేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదానీ వరల్డ్ స్కూల్‌లో విద్యా బోధన చక్కటి ఆహ్లాద కరమైన, ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుగుతుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్, సైకాలజిస్ట్, అడ్వకేట్ సి.హెచ్. రమేష్ బాబు, ఎంపీడీవో లక్ష్మణ కుమార్, ఎంఈఓ హేమ సుందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ జనసేన కూటమి గెలుపుఖాయం- గోచిపాతల మోషే

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతగా విడుదల చేసిన 94 మంది అభ్యర్థుల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధికశాతం సీట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని నెల్లూరు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు పార్టీ పదవులలోను , ప్రభుత్వ పద వులలోను సముచిత స్థానం కల్పించి రాజకీయంగా , ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తూ వస్తుందని మోషే గుర్తుచేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎమ్మెల్యే అభ్య ర్థులను వేరే అసెంబ్లీ నియోజకవర్గాలకు మారుస్తూ వారిని అవమాని స్తున్నారని మోషే మండిపడ్డారు. సామాజిక న్యాయం పాటిస్తూ తెలుగుదేశం, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్‌కు మోషే అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు ఏకమై తెలుగుదేశం, జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం , ఆవశ్యకత ఉందని మోషే పిలుపునిచ్చారు. భావితరాలకు భవిష్యత్తు ఉండాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలన్నా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతాయని మోషే ఆశాబావం వ్యక్తంచేశారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని , జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలుగుదేశం , జనసేన కూటమి ఆధ్వర్యంలో ఇంటికి సాగనంపుతామని మోషే హెచ్చరించారు.

రైతులకు సున్నా వడ్డి పంట రుణాలు..ఆర్‌బికెలో వివరాలు

విశాలాంధ్ర -రాపూరు : రైతులకు జీరో వడ్డీ పంట రుణాల క్రింద లబ్ధిదారుల యొక్క వివరాలు రైతు భరో సా కేంద్రాల్లో డిస్ప్లే చెసి వున్నారు. రైతులు మీ యొక్క పేరు నమోదు అయినది లేనిది రైతు భరోసా కేంద్రం లో జీరో వడ్డీ పంట రుణాల వివరములు తెలుసు కోవాలని రాపూరు మండల వ్యవసాయశాఖ అధికారి రైతులకు తెలియజేసారు.

కావలిలో ఎంఆర్ పిఎస్ అనుబంధ సంఘాల సమీక్ష

విశాలాంధ్ర - రాపూరు : కావలి పట్ట ణంలో సోమవారం ఎంఆర్ పిఎస్, అనుబంధ సంఘాల సమీ క్ష సమావేశం లో ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షు డు మందకృష్ణ మాదిగ పాల్గొం టున్నారు. ఈ సమావేశానికి ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చింత గుంట అంకయ్య, మాదిగ అద్వార్యంలో రాపూరు, డక్కిలి మండలాల నుండి ఎంఇఎఫ్ నాయకులు దూడల పెంచలయ్య మాదిగ,కార్తీక్(కెపి)మాదిగ రత్నయ్య మాదిగ,ఎంఆర్ పిఎస్ నాయకులు వంగపాటి అంకయ్య మాదిగ,చింత గుంట రాజా మాదిగ, కాకుమారి శీనయ్య మాదిగ,ఏపి ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునయ్య యాదవ్ నాయకు లు కార్యకర్తలు సమావేశం లోపాల్గొనెందుకు బయలు దేరారు.

చివరిసారిగా పోటీచేస్తా- మాజీఎమ్మెల్యే కాటంరెడ్డివిష్ణువర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్ధిగా కానీ గుర్తింపు కలిగిన పార్టీ గుర్తుపె గానీ చివరిసారిగా పోటీ చేస్తానని మాజీశాసన సభ్యుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తేల్చి చెప్పాడు. సోమవారం తన నివాసంలో అనుచరులతో కలిసి ఆత్మీయ సమావేశంలో భావోద్వేగంగా ప్రసంగించాడు.

మత్స్య కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు మత్స్య కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా వాయుగుండ్ల ఖాజా శెట్టి చారి టబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయ డం జరిగిందని ట్రస్ట్ ఇంచార్జ్ బండి చైతన్య కుమార్ తెలిపారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మం డలం తాళ్లపూడి గ్రామ సచివాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో విజేత హాస్పిటల్స్, లియో డెంటల్ హాస్పి టల్ సంయుక్త డాక్టర్ల బృందం సుమారు వంద మందికి పైగా గ్రామస్తులకు కంటి, దంతాలు, జనరల్ ఫిజిషియన్ కి సంబంధించిన పలు వైద్య పరీక్షలు చేసి, తగు సలహాలు,సూచనలు చేశారు. అవసరం అయిన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం మండల వైసిపి కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో నిర్వహించారు. అనంతరం వాయుగుండ్ల కాజా శెట్టి ఫౌండేషన్ ఇంచార్జ్ చైతన్య కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ త్రివేణి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. హజరత్ కుమార్, డాక్టర్ మాదాల వెంకట తరుణ్, డాక్టర్ లహరి, మత్స్యకళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ధనపాల్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు త్రివేణి, శ్రీవిద్య, ఎన్ ఎస్ ఎస్ వాలేంటీర్ లు, డాక్టర్లు, కాలేజీ, విద్యార్థిని విద్యార్థులు, తాళ్లపూడి ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్, సచివాలయం కన్వీనర్ దువ్వూరు హరికృష్ణ, యువ నాయకులు కోట సుధీర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలో అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ పిచికారీ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలో 13 వం దల ఎకరాల్లో వరి పంట సాగు చెస్తూ న్నారు. రభీ2023 సీజన్లో ఆర్ ఎన్ఆర్ 15048 తెలం గాణ మషూరి ఎక్కువ శాతం పండి స్తున్నారు,వారి పంటకు ఎక్కువగా యూరియా వాడకం వలన అగ్గితెగులు వెన్ను తీసే దశలో మేడా విరుపు గా కనిపిస్తుంది,దీనివలన గింజకు పాలు పోసుకొనే పరిస్థితి అగి పోతుంది. కావున రైతులందరు ట్రైసైక్లోజల్ 100 గ్రాములు ఎకరమునకు పిచికారి చేసినచో అగ్గి తెగులును నివారించ వచ్చునని వ్యవసాయ శాఖ అధికారి రైతులకు తెలియజేసారు.

నూతన విగ్రహ ప్రతిష్టలో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్.వి. పాలెం పంచా యతీ వెంకటేశుపాలెం గ్రామంలోని శ్రీ సీతా సమేత కోదండ రామ స్వామి దేవస్థానంలో శ్రీ సీతాసమేత కోదండరామస్వామి, లక్ష్మణ స్వామి, ఆంజ నేయస్వామి జీవ ధ్వజం, విమానశిఖరం పరివార దేవతల నూతన విగ్రహప్రతిష్ట కార్యక్రమంలోసోమవారం కావలిఅసెంబ్లీనియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్ధి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు వెంకటేశుపాలెం గ్రామస్తులఆహ్వానం మేరకు గ్రామానికివిచ్చేసిన క్రిష్ణారెడ్డికి ప్రజలు అపూర్వస్వాగతం పలికారురామాలయంనందు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో క్రిష్ణారెడ్డిపాల్గొని కావలి ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారుపైకార్యక్రమంలోఆయన వెంటతెలుగుదేశంపార్టీ స్తానికనాయకులు కార్యకర్తలు వున్నారు.

చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్

4సవర్ల బంగారం, హోండా సిటీ కారు స్వాధీనం

ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డిని అభినందించిన ఎస్పి

విశాలాంధ్ర -మర్రిపాడు : మహిళ మెడలో బంగారు సరుదు లాక్కెల్లిన నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ వేణు, ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించారు. పూర్తి వివరాలు లోకి వెళితే మర్రిపాడు మండల కేంద్రం లో గత వారం 22వ తేదిన లక్ష్మి అనే మహిళ మెడలో ఉన్న బంగారు సరుదును లాక్కొని నలుగురు నిందుతులు కారులో పరారయ్యారు. వెంటనే ఆ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి తన సిబ్బంది తో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా చుంచులూరు క్రాస్ రోడ్డు వద్ద నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి దగ్గర 1,76,000వేలు విలువ చేసే 4సవర్ల బంగారు సరుదు,హోండా సిటీ కారు దొంగతనాలకు ఉపయోగించే రెండు ఇనుప రాడ్డు, రెంచి, స్పానర్ లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ వేణు తెలిపారు. వీరిపై పలు జిల్లాల్లో గంజాయి అక్రమ రవాణా, కేబుల్, బ్యాటరీ మరియు సెల్ ఫోన్ దొంగతనాల కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చోరీ ఐనా వస్తువులు రికవరీ చేయడంలో చాకచక్యం చూపిన ఎస్సై విశ్వనాథరెడ్డి, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి, ఆత్మకూరు సీఐ వేణు అభినందించారు.

అదాని ఫౌండేషన్ బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆదాని కృష్ణపట్నం పోర్ట్ , అదానీ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో కృష్ణపట్నం గ్రామంలోని క్రికెట్ మైదానంలో , ముత్తుకూరులోని వాలీబాల్ స్టేడియంలో అదానీ ఖేల్ రత్న క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా క్రికెట్ లో మొత్తం 26 జట్లు ,వాలీబాల్ లో మొత్తం 28 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు. క్రికెట్ లో విజేతలుగా మిస్టర్ 360 టీమ్, వాలీబాల్‌లో గుమ్మలదిబ్బ టీమ్ నిలిచారు. గెలిచిన క్రీడాకారులకు అధాని కృష్ణపట్నం పోర్టు హెచ్ ఆర్. గణేష్ శర్మ, అదానీ ఫౌండేషన్ హెచ్ఓ డి.రాజేష్ రంజన్ శుభాకాంక్షలు తెలిపి వారికి బహుమతులు అందజేశారు. ఈ విధంగా గణేష్ శర్మ, రాజేష్ రంజన్ మాట్లాడుతూ యువత చాలా క్రీడా స్ఫూర్తితో ఆడారని క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్లు పాల్గొన్న క్రీడాకారులందరూ అదానీ యాజమాన్యా నికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రమేష్ బాబు, మురళి ,షేక్ షాహుల్ హమీద్, అర్జీవా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభం ప్రతిష్ట

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలులో వేంచేసి ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో సోమవారం బచ్చు అమరా చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రవాస భారతీయులు బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు ఆధ్వర్యంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ట అనంతరం కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్వామిని దర్శించుకుని తీర్థప్రసా దాలు స్వీకరించాడు కార్యక్రమంలో కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి విశ్రాంత ఇంజనీర్ గోపికృష్ణ స్థానిక గ్రామ పెద్దలు బ్రహ్మలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెంచల ప్రసాద్ హత్య కేసులో భార్యే ప్రధాన నిందితురాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రెండోపట్టణపరిధిలోని రామచం ద్రాపురంలో ఈ నెల18న జరిగిన మాడుపూరు పెంచల ప్రసాద్(35) హత్య కేసును చేదించి, నేరస్తులను అరెస్టు చేసి మీడియా ముందు రెండవ నగర పోలీసులు ప్రవేశపెట్టారు. నెల్లూరు నగర డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అక్రమ సంబంధంతోనే భర్త పెంచల ప్రసాద్ను హత్యలో భార్య కీలక పాత్రపోషించిందన్నారు. మొత్తం ఎనిమిది మంది నిందితులకు మృతుని భార్య సహకరించిం దన్నారు. నెల్లూరు నగరంలోని నవాబుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 18న పెంచల ప్రసాద్ అనే యువకుడ్ని అతని ఇంటిలోనే అత్యంత కిరాత కంగా చంపారు. ఈ కేసులో దోషులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమ లేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు నగర డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సీఐ బాబి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును లోతుగా దర్యాప్తు చేశారు. మృతుడు పెంచల్ ప్రసాద్ భార్య పొంతన లేని సమాధానం చెప్పడంతో సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను పట్టుకుని విచారించి కేసును చేదించారు. ఎటువంటి ఆధారాలు లేని కేసును ఆధారాలతో సహా త్వరితగతిన పోలీసులు చేదించారు. అత్యంత కిరాతకంగా 25 కత్తిపోట్లతో పెంచల ప్రసాద్ నునరికి చంపిన నిందితులు.వారంతా 19 నుండి 21 సంవత్సరాలలోపు వారే నని వెల్లడించారు. ఈ కేసు విషయంలో నవాబుపేట పోలీస్ స్టేషన్ సిఐ బాబి తో పాటు సిబ్బంది ఎంతో చాకచక్యంతో నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో నవాపేట పోలీసు సిఐ, ఇతర సిబ్బందినినగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

విశ్వసనీయతకు నిలువుటద్దం సీయం జగన్

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువుటద్దంగా ముఖ్యమంత్రి నిలుసున్నారని, జగనన్న కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ఆయన వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నబ్బీనగరం, పమిడిపాడు, మురగళ్ల గ్రామాల్లో విజయీభవయాత్రను నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఆలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయీభవయాత్రగా సాగిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రజలకు మళ్లీ ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు.సంక్షేమాభివృద్ధి కోసం రూ.6.78 కోట్లు డిబిటి, నాన్ డిబిటిల రూపంలో అందచేయడం జరిగిందని అన్నారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 36 బోర్లు మంజూరు చేశారని, ఇందుకోసం రూ.43.20 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. సీఎం కోరుకుంటున్నట్లు 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకూరు రూరల్ మండల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ లు మాలేపాటి సతీష్ రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, తోడేటి అశోక్, ప్రసాద్ రెడ్డి, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, కౌన్సిలర్ కామాక్షయ్యనాయుడు, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, రావూరు శ్రీనివాసులరెడ్డి, గోగుల బాల అంకయ్య, కిషోర్, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రంధాలయ భవన సౌకర్యం కల్పించడంపై అభినందనీయం

విశాలాంధ్ర-ఆత్మకూరు : దోర్నాదుల సుబ్బరామిరెడ్డి స్మారక గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద పేర్కొన్నారు. ఆత్మకూరులో అద్దె గృహాల్లో కొనసాగుతున్న గ్రంథాలయానికి శాశ్వత భవన వసతి కల్పించేందుకు దోర్నాదుల సుబ్బారామిరెడ్డి కుమారుడు దోర్నాదుల రవీంద్రబాబు, దోర్నాదుల గీతాంజలి ఆర్థిక సహకారంతో అవసరమైన భవన మరమ్మతులు, తెలుగుభారతి సేవా సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరి కుమార్ రాజ, సాంబశివ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి, కెవి శేషారెడ్డి, తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధాకార్యదర్శి వెంకటరెడ్డి, నారాయణ రావు, గోవింద రెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, ఎస్వి చలమయ్య, యస్వీ రమణయ్య, కుడుముల సుధాకర్ రెడ్డి. నరసింహారెడ్డి, రామిరెడ్డి, రవీంద్ర కుమార్, ఖాజారెడ్డి, సుధాకర్, మేధా సుబ్బయ్య, ప్రగతి రామ్మోహన్ రెడ్డి, గ్రంథాలయ భాంధాధికారులు రాజు, నారాయణరావు ,చెన్న కృష్ణయ్యలతో పాటు పట్టణ ప్రముఖులు, భాషాభిమానులు విజయవంతంగా నిర్వహించిన తెలుగు భారతి సేవా సమితికి అభినందనలు తెలిపారు.

డాక్టర్ కన్నన్,వసుంధరలకు సత్కారం- శాఖవరపు వేణుగోపాల్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అర్హులను విధిగా సన్మానించాలని పి.హెచ్.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. సోమవారం స్థానిక జ్యోతినగర్ లోని వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సమావేశ మందిరంనందు పిహెచ్ పి అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నారాయణ డెంటల్ కాలేజీలో హెచ్ఓడిగా పనిచేస్తున్న డాక్టర్ నటరాజన్ కన్నన్ ఎన్నో ఉన్నత చదువులు చదివి పీ.హెచ్.డి పొంది, విద్యార్థులకు బోధించడమే కాకుండా ప్రజలకు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ఢిల్లీలోని ఎస్.ఎల్ బాలి మెమోరియల్ అవార్డును అందుకున్నారని ఆయన కొనియాడారు. ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్నందుకు ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటీవల పూణే చత్రపతి శివాజీ స్టేడియంలో జరిగి 44వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ ఫెడరేషన్ నిర్వహించిన పరుగు పందెంలో జే.వసుంధర జాతీయస్థాయి 75 సంవత్సరాల గ్రూపులో ఒక బంగారు పతకం, మూడు కాంస్య పథకాలను సాధించినందుకు ఆమెను అభినందించారు. వయసుతో సంబంధం లేకుండా ఎన్నో బహుమతులను వసుంధర సాదిస్తుందని ఆయన కొనియాడారు. నేటి యువతరం వీరిని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన అన్నారు. ఏదైనా సాధించేందుకు వయస్సు అడ్డు కాదని వీరు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కన్నన్ ను, వసుంధరను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, డాక్టర్ అశోక్, విశ్రాంత ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ ఉపాధ్యక్షులు దొంతి శ్రీధర్ రావు, రాఘవేంద్ర శేఖర్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు గోరంట్ల శేషయ్య, పి.జయకుమార్, కె.రామరాగవయ్య, కే.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెరుగు రామకృష్ణకు షేక్స్పియర్ పురస్కారం



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్పెయిన్ దేశంలోని బార్సిలోన లోగల రచయితలు, కళాకారుల అంతర్జాతీయ ఛాంబర్ క్రిస్టల్ విలియం షేక్స్పియర్, ప్రపంచ ప్రఖ్యాత నాటక రచయిత, కవికి 459వ జన్మదినోత్సవం సందర్భంగా నివాళులర్పించింది. ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆయన అత్యుత్తమ రచయితగా, ప్రపంచ సాహిత్య చరిత్రలో విశిష్ట వ్యక్తిగా గుర్తింపు పొందిన విషయం విదితమే. వారి రచనల్లో హామ్లెట్, రోమియో అండ్ జూలియట్, ఒథెల్లో, కింగ్ లియర్, ఎ మిడ్‌సమ్మర్ నైట్స్ డ్రీమ్, ఆంథోనీ అండ్ క్లియోపాత్రా, జూలియస్ సీజర్ యింకా ది స్టార్మ్ ఉన్నాయి. షేక్స్పియర్ ప్రపంచంలో ఒక గొప్ప సృజనాకరుడుగా ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించాడు, ఎందుకంటే అతని రచనలు ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ చదవడం ప్రదర్శించడం కొనసాగుతూనే వుంది. ఆ విశ్వవిఖ్యాత రచయిత జన్మ దినం సందర్భంగా నెల్లూరీయులైన అంతర్జాతీయ కవి డా పెరుగు రామకృష్ణ ఈ రోజు అంతర్జాలం ద్వారా అందుకున్నారు. షేక్స్పియర్ ఒక కవితకు ఆయన రాసిన విశ్లేషణకు గాను ఈ పురస్కారం లభించింది.డా పెరుగు ఇప్పటికే పలువురు విశ్వవిఖ్యాత రచయితల పేర అనేక పురస్కారాలు పొందారు.. ఈ సందర్భంగా రామకృష్ణ ను అనేకమంది దేశ విదేశీ కవులు అభినందించారు.

ప్రజా నాయకుడి కుటుంబ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించడం దారుణం.?

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పురపాలక సంఘం దివంగత ప్రజా నాయకుడు కుటుంబానికి చెందిన స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించడం దారుణమని నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరులో దివంగత రైతు నాయకులు దామా చెంచయ్య అల్లుడు డాక్టర్ నరేంద్రతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకుడిగా దామో చెంచయ్య విద్యార్థి దశ నుంచి మరణించే వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. కందుకూరు, కావలి నియోజక వర్గాలలో పేద ప్రజల భూమి కోసం, రాళ్లపాడు రైతుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసి ప్రజల కోసం జైలు జీవితం గడిపి త్యాగాలు చేసిన గొప్ప నాయకుడు దామా చెంచయ్య అన్నారు. అలాంటి గొప్ప నాయకుడి కుమార్తె డాక్టర్ జోయాకు పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన కందుకూరు పట్టణం పామూరు రోడ్డు త్యాగరాజు స్వామి గుడి ఎదురుగా ఉన్న కొంత స్థలాన్ని పురపాలక సంఘం వారు ఆక్రమించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఆక్రమణ నిరోధించాలని డాక్టర్ జోయా కందుకూరు సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించారన్నారు.

దీనిపై ఈనెల 1వ తేదీ ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేశారన్నారు. డాక్టర్ జోయాకు వారసత్వంగా వచ్చిన స్థలాన్ని కందుకూరు పురపాలక సంఘం ఆక్రమించే ప్రయత్నం చేయడం అన్యాయం అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించడం చూస్తుంటామని... ఇక్కడ ప్రభుత్వమే ఓ దివంగత ప్రజా నాయకుడి కుటుంబానికి చెందిన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా తప్పును గ్రహించి పురపాలక సంఘం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డాక్టర్ కొల్లా డిమాండ్ చేశారు.